ట్రిపుల్ ఐటీకి జడ్పీ హైస్కూల్ విద్యార్థినుల ఎంపిక

విశాలాంధ్ర-చింతూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. వి.వసుంధర (తండ్రి మురుగన్) పండా ఆధిలక్ష్మీప్రియ (తండ్రి రాజులు) అనే విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక అత్యధిక మార్కులు పొందటంతో ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ.కె. బాలకృష్ణ తెలిపారు. ట్రిపుల్ ఐటీకి ఎన్నికైన విద్యార్థినిలను ఉపాధ్యాయులు సుబ్బయ్య, నగరాజు, రమేష్, భద్రయ్య, శ్రీనివాస్, రాజు, రత్తయ్య, స్వాతి, పెంటమ్మ, సుజాత విద్యార్థులను అభినందించారు.

సిసి రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-వి. ఆర్. పురం. : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖపల్లి పంచాయతీ రేఖపల్లి లోని గొల్లగూడెం రేఖపల్లి గ్రామంలో కొన్ని సిమెంట్ రోడ్లు పెద్దమటపల్లి పంచాయతీలోగల గుర్రంపేట గ్రామం పెద్దమటపల్లి గ్రామం మంజూరు అవటంతో సిసి రోడ్డు మొదలుపెట్టడం జరిగింది గురువారం రోజున ఎంపీపీ కారం లక్ష్మితో పాటు సిపిఎం బృందం సిమెంట్ రోడ్లను పరిశీలించారు, ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఏ అభివృద్ధి జరగలేదని రోడ్లన్నీ గోతులతో దర్శనం ఇస్తున్నాయని ఈ రోడ్డుపైన ప్రజలు సౌకర్యాలు సరిగ్గా లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని రోడ్లపై నడవాలంటే చాలా ఇబ్బందికరంగా పరిస్థితి ఉందని వర్షం పడితే బురద అయి వాహనాలు దారులు ప్రజలు నడవలేక నానా ఇబ్బందులు పడుతున్న మండలం లోని గల కొన్ని రహదారులు బాగాలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అధికారులతో మాట్లాడి సిసి రోడ్లు మంజూరు చేయించామని గ్రామ ప్రజలకు వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదని ఈ సిమెంట్ రోడ్లు వేస్తున్నామని సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసే నాణ్యతతో నిర్మించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పంకు, సత్తిబాబు, కారం. సుందరయ్య, నిరుడు తాతబాబు రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-సీలేరు... జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీకి చెందిన మాదిమళ్ల గ్రామంలో సచివాలయం సిబ్బందితో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్ ఇంటింటి సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ తోమరాజు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

జాతీయ రహదారి అధికారుల ఆదేశాలతో నిర్మాణం తొలగింపు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని అరకు పంచాయతీ కేంద్రంలో జాతీయ రహదారి నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు అనుకుని నిర్మితమవుతున్న భవన నిర్మాణాన్ని తొలగించాలని మూడు రోజుల క్రితం జాతీయ రహదారి అధికార యంత్రాంగంతోపాటు స్థానిక పంచాయతీ, రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం కలిసి నోటీసులు జారీ చేశారు. నిర్మాణదారులు నిర్దేశించిన గడువులోగా తొలగించకపోతే తామే అధికారికంగా తొలగింపుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హెచ్చరించారు. దీంతో నిర్మాణదారుడు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాన్ని ఆ పంచాయతీ సర్పంచ్ శారద, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ సమక్షంలో తొలగించారు. దీంట్లో భాగంగానే మండల కేంద్రం దుంబ్రిగూడతోపాటు కించుమండలో నిర్మించిన జాతీయ రహదారితో నష్టం కలిగిన దుకాణదారులు, గృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. సంబంధిత అధికారులు నిర్దేశించిన కొలతలను అతిక్రమించి దుకాణాలు, గృహ నిర్మాణాలు చేపట్టడంపై జాతీయ రహదారి అధికారులు నోటీసులు జారీ చేశారు.

ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-అనంతగిరి : మండలం మరుమాల పినకోట పంచాయతీ వెంగలపాడు, బల్లగరువు, మల్లంపేట, చింతపాక కివర్ల పంచాయతీ మరుమాల గ్రామాలు పూతికవలస, జాలాలలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వ్యాధి బారినపడిన పశువులకు చికిత్స అందించు మని కాశీపట్నం పశువైద్యాధికారి సాగర గణేశ్వరరావు వివేకులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 248 పశువులకు లంపి చర్మవ్యాధి నిరోధక టీకాలు, 38 గేదెలకు గొంతువాపు నిరోధక టీకాలు, 590 మేకలకు చిటుకు వ్యాధి నిరోధక టీకాలు, 76 గొర్రెలకు నీలి నాలుక నిరోధక టీకాలు వేసామని వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి వ్యాధి లక్షణాలు గ్రహించి సకాలంలో వైద్యం అందిస్తే వ్యాధుల నుండి పశువులను కాపాడవచ్చును. రైతులకు వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధులు, తీసుకోవల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగిందని పశు సంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు ముఖ్యంగా పశు బీమా పథకం, ప్రధానమంత్రి పశు కిషన్ క్రెడిట్ కార్డు పథకం, జాతీయ ఒక ఆరోగ్య పథకం ద్వారా చేపడుతున్న పశుపోషణ నిర్మాణ పథకం మరియు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి పినకోట ఎంపీటీసీ, కివర్ల ఎంపీటీసీ, పినకోట గ్రామీణ ఉపకేంద్రం జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సుధారాణి, కౌవెల్ ఫౌండేషన్ గ్రీన్ ఫారెస్ట్ అలయన్స్ అండ్ సబల్ ప్రాజెక్టు సీనియర్ సూర్య మాణిక్యం మరియు సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

రహదారి పనుల్లో అవ్యకతవకలపై పిఎపికి జడ్పీటీసి ఫిర్యాదు

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలం కివర్ల పంచాయతీ బిడ్డిగరు, బీడిగరు, రాళ్ళగరు పివిటిజి గ్రామాల్లో, టోకూరు, జీర్రా పంచాయతీ కొత్తవలస, బల్లగరు, జీర్రా పులుగుడ గ్రామాల్లో జరిగిన అవినీతి అవకతవకలపై విచారణ జరిపి సంబంధిత అధికారులు ఈ.ఈ. గద్దె మురళి, జే.ఇ.అప్పలనాయుడు, గుత్తేదారుడుపై చర్యలు తీసుకోవాలని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అప్పటి అనంతగిరి వద్దటలకు వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్కి అనంతగిరి జడ్పీటిసి దీసరి గంగరాజు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మెస్సు అనంతగిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమెల నాగులు తదితరులు పాల్గొన్నారు.

యాచక వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-ఎటపాక : యాచక వృద్ధురాలు మృతిచెందిన ఘటన ఎటపాక మండలం పురుషోత్తమ పట్నంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పురుషోత్త పట్నం పరిధిలోని ఓ జామాల్ తోటలో వృద్ధురాలు మృత దేహాన్ని స్థానికులు గుర్తించారు. ఘటన స్థలానికి ఎటపాక ఎస్సై పార్థ సారథి పోలీసు బృందం చేరుకొని మృత దేహాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. ఆమె విక్షలను చేపట్టిన గత కొంతకాలంగా యాచక వృద్ధురాలు భిక్షాటన చేపడుతూ జీవనం సాగించేది. గత కొన్నిరోజుల నుండి అనారోగ్యం తో తిండి లేక మృతి చెందిందని, పోలీసులు తెలిపారు. ఈ కేసును ఎటపాక పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

నాలుగు రోజులుగా చీకట్లోనే మగ్గుతున్న గోమంగి ప్రజలు

ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర-పెదబయలు : నాలుగు రోజులుగా విద్యుత్ (కరెంటు) సౌకర్యం లేక చీకట్లోనే గోమంగి ప్రజలు మినీ గురుకుల విద్యార్థులు, గోమంగి ఆసుపత్రి లో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెదబయలు మండలం గోమంగి పంచాయతీ గోమంగి ,కుమ్మర వీధి, పెంజెరాయి, గడ్డలు, సంతవీధి, సరియపల్లి కాలనీ, సాలిద మామిడి గోమంగి మినీ గురుకులం, ఆసుపత్రి, నాలుగు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని , విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే, నాలుగు రోజులుగా గ్రామ ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారని అదేవిధంగా గోమంగి ఆసుపత్రిలో వ్యాక్సిన్, తదితర మందులు పాడవకుండా ఉండాలి అంటే విద్యుత్ ఉండాలి కానీ నాలుగు రోజులుగా కరెంటు లేకపోవడంతో మందులు వ్యాక్సిన్లు కూడా పాడైపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఇంతవరకు విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యపై ఆరతీం జరిగింది. .సమస్యను పరిష్కరించే పరిస్థితిలో విద్యుత్ అధికారులు లేకపోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు తక్షణమే ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గిరి గ్రామాల్లో దోమల నివారణ పిచికారీ నిర్వహణ

అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ డి.శేషయ్య వెల్లడి

విశాలాంధ్ర-హుకుంపేట : ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 12 సచివాలయంలో 70 గిరి గ్రామాల్లో దోమల నివారణ పిచికారీ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ డి.శేషయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతకోట సబ్ సెంటర్ పరిధిలో గల మంగలి మామిడి,పాతకోట, బొడ్డపుట, పాలెం గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా గురువారం స్థానిక సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ గండేటి మురళి ఆధ్వర్యంలో ఆల్ఫాసైపర్ మెత్రిన్ 5 శాతం దోమల నివారణ రెండవ విడత పిచికారి (స్ప్రేయింగ్) పనులకు వైద్య సిబ్బంది శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. పాతకోట సచివాలయం పరిధిలో 685 గిరిజనుల నివాస గృహాలకు దోమల నివారణ పిచికారి పనులను చేపట్టామని ఆయన అన్నారు. స్ప్రింగ్ పనులు నిర్వహణ అనంతరం దోమలు వ్యాప్తి చెంద కుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై గ్రామస్తు లకు అవగాహన పరిచారు. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకే అవకాశమున్న నేపథ్యంలో నివాస గృహాల చుట్టు ప్రక్కలను ఎప్పటికి పుడు శుభ్ర పరచు కోవాలని ఆయన సూచించారు.అలాగే దోమల నివారణ పిచికారీ గిరిజనులు వినియోగించు కోవా లన్నారు. ఈ రెండో విడత ప్రారం భించిన పిచికారి పనులను చేపట్టి స్తున్న ఉప్ప పిహెచ్సి పరిధిలో 70 గ్రామాల్లో గాను ఇప్పటివ రకు పి హెచ్ సి పరిధిలో 14 గ్రామాలలో పిచికారి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అని ఆయన తెలిపారు.మిగిలిన గ్రామాలలో దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి బి ధనుంజయ్, హెల్త్ సూపర్వైజర్ బొండ మోహన్,స్థానిక సచివాలయ సిబ్బంది.ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోను కలిసిన మండల ఎన్డీఏ కూటమి నేతలు

సోలార్ విద్యుత్ పరికరాల అపహరణపై చర్యలకు డిమాండ్

విశాలాంధ్ర-జి కె వీధి : గూడెం కొత్తవీధి మండల ఎన్డియే కూటమి నేతలు ఎంపిడిఓ ఉమామహేశ్వరరావును కలిసి పలు సమస్యలపై మాట్లాడడం జరిగింది . ప్రస్తుత మండల పాలక వర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు మండలానికి వచ్చిన వివిధ రకాల అభివృద్ధి నిధులను ఏవి పనులకు ఎంతెంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు తెలియజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు ప్రతి పాలక వర్గసమావేశానికి ముందుగా కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు, సూచనలు తీసుకొని మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా ఎంపిడిఓ తో చర్చించడం జరిగినదన్నారు. మండలంలో అనేక గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి అడ్వర్టైజ్మెంట్ ప్లాంట్లలో గల బ్యాటరీలు, ఇన్వెటార్లు, సోలార్ ప్లేట్లు అపహరణకుగురవ్వడం పలు ఆరోపణలు ఎప్పటినుండో ఉన్నాయన్నారు. దీనిపై కూడా పూర్తిస్థాయి విచారణ జరిపి అపహరణ కు కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మరొక వినతిపత్రాన్ని ఎంపిడిఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అలాగే మండలంలో అనేక సమస్యలపై చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మండలకేంద్రంలో నెలకొన్న పారిశుధ్య మరియు డ్రైనేజ్ సమస్యలను తక్షణమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని, డ్రైనేజి బాగుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొర్రా బాలరాం, స్థానిక ఎంపిటిసి రీమల రాజేశ్వరి,దేవరపల్లి సర్పంచ్ గిరిబాల బుజ్జిబాబు, టిడిపి మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కలి మహేష్, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి దుక్కెరి ప్రభాకర్ రావు, జనసేన మండల ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్, కూటమి నాయకులు మొట్టడం లక్ష్మణ్, వాడేలు పాండురాజు, మామిడి చంటిబాబు, శేట్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల లేకుండానే ఫీజులు వసూళ్లు!

అద్భుతంగా వెలుగులోకి వచ్చిన రవీంద్ర భారతి ఫీజుల భాగోతం
లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : ఎ.ఎస్.ఎఫ్.ఐ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యం అడ్మిషన్ల పేరుతో 73 మంది విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే గడచిన వేసవికాలంలో పాఠశాల క్యాంపెయిన్ పేరుతో కొంతమంది ఉపాధ్యాయులు పిల్లలను పాఠశాలలో చేర్పుకునే విషయంపై పలు ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అడ్మిషన్ల పేరుతో మూడు వేల రూపాయలు చొప్పున నర్సరీ నుండి 8వ తరగతి వరకు వసూలు చేయడం జరిగింది.అయితే అకాడమిక్ సంవత్సరంలో పిల్లలను జాయిన్ చేసేందుకు తల్లిదండ్రులు రవీంద్ర భారతి పాఠశాల వద్దకు వెళ్లి చూడగా పాఠశాల మూసివేసి ఆ భవనములో వేరే పాఠశాల వెలయడంతో తల్లిదండ్రులు అవాక్కయ్యారు. విషయాన్ని ఆరా తీసి చూస్తే రవీంద్ర భారతి పాఠశాల మూసివేయడం జరిగిందని ఈ భవనములో రిషి పాఠశాల ప్రారంభించడం జరిగిందని సంబంధిత పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు తెలుపగా వారు మార్చి ఏప్రిల్ నెలలో అడ్మిషన్ల పేరుతో ఫీజులు చెల్లించిన ఉపాధ్యాయులను వెతికే పనిలో నిమగ్నమయ్యారు. రూప్సి, ఇందిరా, రేవతి భవాని, నీలవేణి, నిఖిత, ప్రసన్న లక్ష్మి, కళ్యాణి తదితర ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి మా పిల్లలను మీ పాఠశాలలో జాయిన్ చేసే నిమిత్తం 3000 రూపాయలు చొప్పున అడ్మిషన్ ఫీజు కట్టించుకున్నారని, ఇప్పుడు తీరా చూస్తే పాఠశాల లేదని మా అడ్మిషన్ ఫీజులు తిరిగి ఇవ్వమని వారి వద్ద అడగగా మాకు ఎటువంటి సంబంధం లేదని మేము ఆ డబ్బులను సంబంధిత యాజమాన్యానికి చెల్లించడం జరిగిందని చెప్పడంతో తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయులను యాజమాన్యంపై పోలీస్ లకు ఫిర్యాదు చేయమని కోరగా ఉపాధ్యాయులు సుముఖత వ్యక్తం చేయడం లేదని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి రవీంద్ర భారతి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని మేము కట్టిన ఫీజులను తిరిగి ఇప్పించాలని కోరుతున్నారు. రవీంద్ర భారతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్ఎఫ్ఐ అడ్మిషన్ల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేసి అక్రమ పాఠశాల లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసిన రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని అప్పటికి యాజమాన్యం తల్లిదండ్రులకు చెల్లించాల్సిన ఫీజులు తిరిగి ఇవ్వని ఎడల లేదో కలెక్టరేట్ కార్యకమాన్ని నిర్వహించి తల్లిదండ్రులకు న్యాయం తిరిగి డబ్బులు చెల్లించే వరకు ఎఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించాలి

- ఈనెల 16 తేదీ నుంచి వచ్చేనెల 2 వరకు పారిశుధ్య వారోత్సవాలు
- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : వర్షాకాలం సీజనల్ వ్యాధులు, విష్యజ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి పిలుపునిచ్చారు. గురువారం సాలూరు లో క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య వారోత్సవాల గోడ పత్రికలను, కర పత్రాలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు నిర్వహించనున్న పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను మెరుగు పరచడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. గ్రామాలు, ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల భారిన పడకుండా అరికట్టవచ్చని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల్లో పూడిక తీత పనులు జరిపించి నీరు సాఫీగా పారించేవిధంగా ఉండాలన్నారు. లార్వా అభివృద్ధి చెందకుండా క్లోరినేషన్ పిచికారి పనులు చేయించాలని, దోమలు నివారణకు డై డి పాటించాలని సూచించారు. ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు. స్వచ్ఛ గ్రామంలోనే ఆరోగ్యకర వాతావరణం సాధ్యమని పేర్కొన్నారు. విష జ్వరాలు, అంటువ్యాధుల భారిన పడకుండా నీటిని బాగా కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగటం, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించేలా ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను వారోత్సవాలకు పరిమితం చేయకుండా నిరంతరం చేపడితే ప్రజా ఆరోగ్యానికి దోహదం చేయాలని కోరారు. ప్రజలు ఇందులో భాగస్వామ్యం వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలిజాన సత్యనారాయణ, ఈ ఓ పి ఆర్ డి బి.వి.ఎస్.ప్రసాద్,డి. ఆర్.పి. గణపతి, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లను బ్యాంకర్లు దత్తత తీసుకోవాలి : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద వసతి సౌకర్యాలు కల్పించేందుకు బ్యాంకర్లు హాస్టళ్లను దత్తత తీసుకోవాలని కలెక్టర్ ఎ.శ్యామ్ప్రసాద్ బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో బ్యాంకులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాల్సి ఉందన్నారు. కనీస ఖర్చుతో కనీస సౌకర్యాలు హాస్టళ్లలో కల్పించడం వలన పిల్లలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని ఆయన తెలిపారు. గ్రామీణ యువతకు కంప్యూటర్లు, ఎలక్ట్రీషియన్, ఏసీ మెకానిక్, ప్లంబింగ్ వంటి పలు విభాగాల్లో శిక్షణ ఇచ్చేందుకు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన సిద్ధం చేయాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అందుకోసం భూమిని మంజూరు చేయుటకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. రైతులకు రుణాలివ్వడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. రైతులు తమ జీవనాధారమైన సాగు ద్వారా స్థిర ఆదాయాన్ని పొందేందుకు బ్యాంకర్లు సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. కౌలు రైతులకు కూడా రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. పీఎంఈజీపీలో ఎకోరౌండింగ్ను జిల్లాలో వందశాతం సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పలు పథకాలను కూడా ప్రజల ప్రయోజనాలకోసం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.జిల్లాలో 104 బ్యాంకు శాఖలు, 1593 బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నాయని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జె.వి.ఎస్ మూర్తి తెలిపారు. రూ.3637.81 కోట్ల రుణాలు వార్షిక క్రెడిట్ ప్లాన్ కు ఆమోదించినట్లు తెలిపారు. ఈసమావేశంలో ఆర్ బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ గిరిధర్ బెహరా, జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం వి కరుణాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి గయాబుద్దీన్, బిసి కార్పొరేషన్ ఇడి ఆర్ గడ్డెమ్మ, సంబంధిత బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి 7గురు కురుపాం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కురుపాం : తాజాగా విడుదలైన ట్రిపుల్ ఐటి ఫేజ్-1 ఫలితాల్లో కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు 7గురు ఎంపికలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి వద్ది అనూష, విద్రిక భావన, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి సాలూరు స్వాప్నిక, గ్రంధి కృపాజ్యోతి, ఒంగోలు ట్రిపుల్ ఐటి ఆలిఖిల్లి గాయత్రి ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయుల తోట శంకరరావు తెలియజేశారు. 25 జాబితాలో ఎస్సీ కోటా క్రింద మరికొందరు ఎంపికయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఏపి మోడల్ స్కూల్ నుండి బిడ్డరు: స్థానిక ఏపి మోడల్ స్కూల్కి చెందిన ఓల్ల కౌసల్య శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ,శ్రీకాకుళం జనని కి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి సీట్లు వచ్చినట్లు ప్రిన్సిపల్ రామలక్ష్మి తెలిపారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికయిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ అభినందనలు తెలియజేసారు.

వైద్యురాలికి అరుదైన గుర్తింపు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ ప్రసూతి వైద్య నిపుణురాలిగా సేవలు అందిస్తున్న వైద్యురాలు డా. నాగ శివ జ్యోతికి వైద్యరంగంలో సేవలకు గాను అరుదైన గుర్తింపు లభించింది ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా గురువారం ఆమెకు ఐటిడిఏ పిఓ విష్ణు చరణ్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని, షీల్డ్ అందజేశారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలపై ప్రజలకు ప్రత్యేకమైన అవగాహన కల్పిస్తూ,మరియు అత్యధిక కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించినందుకు గాను ఆమె సేవలను గుర్తించి ఏవిధిలో వేల గ్రామాల వాదానుకు దిన దరికి రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండ్ జి నాగభూషణరావుతోపాటు వైద్యులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

నేడు ఎస్.వి.డి.కాలేజీలో జాబ్ మేళా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నేడు స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ చలపతిరావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో నిట్, బసిఐస బ్యాంక్, డెక్కన్ కెమికల్స్, యాక్సిస్ బ్యాంక్, ఫ్యాక్సాన్, అల్యామ్, డైకి అల్యూమినియం ఇండస్ట్రీ ఇండియా ప్రై.లి, డిక్సాన్, హెరాండాయ్ మోబిస్ %c% రాజ్యాన్ ఇండస్ట్రీస్ కంపెనీల్లో రిలేషన్ షిప్ మేనేజర్, ట్రైనీ, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, టెక్నీషియన్, క్వాలిటీ, ప్రొడక్షన్ %c% మెయిన్టెనెన్స్ విభాగాల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ బిటెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000/- నుండి రూ. 25,000/- వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందన్నారు.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 10వ తేదీ బుధవారం ఎస్.వి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పార్వతీపురం వద్ద సర్టిఫికెట్స్ జెరాక్స్లతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 9515189844 సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన అందించండి : డీఈఓ

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల మల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ సందర్శించారు. ఆమె 6వ తరగతి విద్యార్థుల తెలుగు అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఉపాధ్యాయుడు వి.వి.త్రినాధరావు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించండి

విశాలాంధ్ర - సీతంపేట : స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ పార్వతీపురం రుక్మాండయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, వార్డెన్స్, జిసిఎస్ ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ పాఠశాలలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని. విద్యార్థుల ఆరోగ్యం పై విద్యాబోధనపై, మంచి మెనూ అందించడంపై దృష్టిపెట్టాలని. బడి బయట పిల్లలు ఉండకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి నారాయణ, ఎంఈఓ ఆనందరావు, ఏటిడబ్ల్యుఓ మంగవేణి, ఏపిఎంక్స్ సిబ్బంది కోటిబాబు, చిరంజీవులు, రాములమ్మ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల భవన పనులు కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-వీరఘట్టం : పార్వతీపురం జూనియర్ కళాశాల అదనపు భవనం పనులను జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ గురువారం పరిశీలించారు. అదనపు భవనం పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవనాలు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. భవనాలు అందుబాటులోకి రావడం వలన విద్యార్థులకు మరింత మెరుగుబాటు కలుగుతుందని చెప్పారు. మరుగుదొడ్లకు నిరంతర నీటి సరఫరా ఉండేలా పర్యవేక్షణ ఉండాలని, తాగు నీరు, విద్యుత్, ఫ్యాన్ సౌకర్యం పరిశీలించాలని అన్నారు. విద్యా బోధనలో ఉత్తమ సాధనాలు వినియోగించాలని, విద్యా ప్రమాణాలలో ఎప్పుడూ ముందు ఉండాలని సూచించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత భవన స్థలం వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయనగరం జిల్లాలోని భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణపనులు చూసే నిమిత్తం, ఏరియల్ సర్వే నిమిత్తం గురువారం రావడంతో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు తరలివెళ్లారు. కేంద్ర విమానాయనశాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లామంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, విజయనగరంఎంపీ అప్పలనాయుడు తదితరులతోపాటు పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు.

జనాభా నియంత్రణకు అవగాహన అవశ్యకం

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి విష్ణు చరణ్

విశాలాంధ్ర-బెలగాం: జనాభా నియంత్రణకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా వైద్య ఆరోగ్య అధికారులు కృషి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణుచరణ్ అన్నారు. గురువారం స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఐటిడిఎ కార్యాలయం వరకు చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, ఇద్దరు పిల్లలు ఇంటికి ముద్దు అనే నినాదాలతో పట్టణంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మన దేశం ఒకటన్నారు. విపరీత జనాభా పెరుగుదల వలన సహజ వనరులు అంతరించి అనర్థాలకు దారితీస్తుంద న్నారు. సుస్థిర అభివృద్ధి, కుటుంబ నియంత్రణ, పేదరికంకోసం సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. మాతృ, శిశు శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డ బిడ్డకు మధ్య అంతరం ఉండేటట్లు అవగాహన కల్పించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, ఉద్యోగాల నైపుణ్యం కోసం జనాభా నియంత్రణ అత్యవసరమని దీని ప్రభావం ఆర్థికాభివృద్ధిపై స్పష్టంగా పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం కుటుంబ నియంత్రణకు కృషిచేసిన వైద్య సిబ్బందికి ప్రథమ, ద్వితీయ అవార్డులను ప్రదానం చేశారు.

ఉత్తమ అవార్డులు పొందిన వారు : స్త్రీ వైద్య నిపుణులుగా పాలకొండ ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డా. నాగ శివజ్యోతి (ప్రథమ), సాలూరు ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డా.వి.మీనాక్షి (ద్వితీయ) ఉత్తమ వేసెక్టమి సర్జన్‌గా డా.డి.శివకుమార్, డా.వై.విజయ్‌మోహన్, ఉత్తమ కౌన్సిలర్లుగా ఎ. తులసి, జి. రీనా, ఉత్తమ ఎఎన్ఎంలుగా కె. పార్వతి (తోనాం పి.హెచ్.సి), పుష్పలత (రేగిడి పి.హెచ్.సి) వేసక్టమి చేయించుకున్న జంటకు, కుటుంబ నియంత్రణ సాధనాలు అమర్చిన వారికి, కుటుంబ నియంత్రణ ఇంజెక్షన్ వేసుకున్నవారికి రూ.5వేలు చొప్పున పారితోషకాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.వాగ్దేవి, ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ డి.శివకుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ఎం. నారాయణ, జిల్లా మలేరియా అధికారి డా, జగన్మోహన్‌రావు, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. ఎం. వినోద్ కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు, ఎన్జీఓ సంఘ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధన ఎంప్లాయిస్ యూనియన్‌తోనే సాధ్యం

ఈ.యు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఉద్యోగుల హక్కులను సాధించడం ఎంప్లాయిస్ యూనియన్‌తోనే సాధ్యపడుతుందని ఎంప్లాయిస్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు మరిపి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏపియస్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ గా ఉమ్మడి రాష్ట్రంలో 1952 జూలై 11 ఆర్టీసికార్మికుల హక్కులరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించి నేడు 73 వ వసంతంలోకి అడుగు పెట్టడం జరిగిందన్నారు. ఏడుదశాబ్దాల కాలంలో సంస్థలో పనిచేసే ఉద్యోగుల హక్కులు రక్షణకోసం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన ఘనత ఇయుకే ఉందన్నారు. మొట్టమొదటిగా సారిగా 1952 లోనే వేతనాలసవరణ ఇ.యు చేసిందన్నారు. 1952 లోనే క్రెడిట్ కో- ఆపరేటివ్ సొసైటీ(సిసియస్)ని ఏర్పాటు చేయడమైందని, ప్రభుత్వఉద్యోగులకంటే ఎక్కువ పిట్ మెంటు 9.5% శాతం సాధించి మొట్టమొదటసారి ఫిట్ మెంటు సిస్టాన్ని ఆర్టీసిలోకి ప్రవేశ పెట్టించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 43శాతం పిట్ మెంటు సాధించుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా 2017 వేతనసవరణపై 2019లో కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యఉద్యమాన్నినిర్మించి ప్రభుత్వఉద్యోగులకు వేతనాల సవరణ కానందున ఆర్టీసి ఉద్యోగులకు తాత్కాలికంగా 25 శాతం పిట్‌మెంటుపై ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. విలీనం అనంతరం వస్తున్న ఇబ్బందులను పరిష్కరించే దిశగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్ లోకూడా ఉద్యోగుల సంక్షేమం,హక్కుల సాదన కోసం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి కత్తిరి నరసింగరావు, అధ్యక్షులు డి ఏ నాయుడు, జిల్లా నాయకులు ఏ.కే రావు, టీవీనాయుడు, పి ఎల్ నాయుడు పాల్గొన్నారు.

కాండంపై పూతతో పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణ

అగ్రికల్చర్ వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూదనరావు

విశాలాంధ్ర-పాచిపెంట... పత్తి పంట నలభై రోజులలోపు వయసున్నప్పుడు కాండంపై మోనోక్రోటోఫాస్ 1: 4 లేదా ఇమ్మిడా క్లోప్రిడ్ 1:20 నిష్పత్తిలో నీటిలో కలిపి కాండంపై పూత పూసినట్లయితే తక్కువ ఖర్చుతో రసం పీల్చు పురుగులను సమర్థవంతంగా నివారించు కోవచ్చని సాలూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు. గ్రామంలో పత్తి క్షేత్రంలో కాండంపై పూత పూసే విధానాన్ని రైతులకు వివరిస్తూ మోనోక్రోటఫాస్ ముందు ఒక పాళ్ళు లో నాలుగు పాళ్ళు నీళ్ల కలిపి లేదా ఇమిడా క్లోప్రిడ్ ముందును ఒక పాళ్ళు నీటిలో కలిపి ఒక చిన్న కర్ర పుల్లకు చివరన దూది కట్టి దానిని నీటిలో ముంచి నేల నుంచి మూడవ భాగం పైన మొక్క శాఖలుగా విడిన దగ్గర మందును పూత పూసినట్లయితే మందు దారువు కణజాలం ద్వారా మొక్కలోనికి పీల్చుకోబడి 20 రోజుల వరకు రసం పీల్చు పురుగులను నివారిస్తుందని తెలిపారు ప్రస్తుతం అన్నిచోట్ల బీటీ పత్తి రకాలు సాగవుతున్నందున కాయతులు పురుగుల బెడద పూర్తిగా తగ్గిందని కానీ రసం పీల్చు పురుగుల బెడద ఎక్కువగా ఉందని కాబట్టి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని ఇస్తూ పర్యావరణానికి పంట భూమికి ఎలాంటి రసాయన అవశేషాలు పడకుండా రసం పీల్చు పురుగుల నివారించడానికి కాండంపై ముందు పూత విధానం చాలా ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ విధానం లో కాండం ముదురుగా ఉంటే పనిచేయదని కాబట్టి 40 రోజుల వయసులోపు మాత్రమే ఈ విధానాన్ని రైతులు అవలంబించాలని కోరారు. అనంతరం పత్తి పంటపై వచ్చే తామర పురుగు పచ్చ దోమ పేను బంకలను చూపించి పంటపై ఎండలో మెరుస్తున్న వెండి చారలు కనిపిస్తే తామర పురుగుగా గుర్తించాలని అన్నారు. పంటపై నల్ల చీమలు కనిపిస్తే పేను బంక పచ్చ దోమ ఆశించినట్లుగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు బంటు దినేష్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే విద్యాలయాన్ని దేవాలయంగా భావించాలి

కళాశాల ఆవరణ గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ లీలా పావని

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ప్రతి విద్యార్థి విద్యాలయాన్ని దేవాలయంగా భావించి కళాశాలలోనే గాక కళాశాల బయట పరిసరాలను శుభ్రంగా చూడముచ్చటగా ఉంచుకునేందుకు కృషి చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే.లీలాపావని అన్నారు. కోటి అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో కలిసి గురువారం ఆమె కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన గార్డెన్ లో పలు రకాల పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల పరిసరాలను పలు రకాల పూల మొక్కలతో గార్డెన్‌గా తయారు చేయడం వలన కళాశాల మంచి ఆకర్షణగా కనిపించడమే గాక, కళాశాలలో విద్యను అభ్యసించేందుకు విద్యార్థినీ విద్యార్థులకు, కళాశాలలో విధులు నిర్వర్తించే అధ్యాపకులు ప్రతి ఒక్కరికి కళాశాల పరిసరాలు ఆహ్లాదకరంగా కనిపించడంతోపాటు కళాశాలలో ఉండి విద్యను అభ్యసించేందుకు విద్యార్థినీ విద్యార్థులకు కూడా కళాశాలలో ఉండి విద్యను అభ్యసించేందుకు ఉత్సాహం కలుగుతుందని తద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు పరిస్థితులు దోహదపడతాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రమణ, కే సంతోషి, రవీంద్రనాయక్, జగదీష్ బాబు, బాలరాజు, ఎన్ఎస్ఎస్ బృందం వి ఈశ్వరరావు కే పూర్ణరావు, కే రవీంద్రబాబు, పియువి సతీష్, నాగేంద్రబాబు, పిడి కె.శివరాంకుమార్, లైబ్రేరియన్ టి.జగన్రాయి, ప్రమీల, వెంకట రమణ, నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాటు బండిని ఢీకొన్న బొలేరో వాహనం

వ్యక్తికి, ఒక ఎద్దుకు గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : బొలేరో వాహనం ఢీకొని నాటు బండి నడుపుతున్న వ్యక్తికి, ఎద్దుకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం వేకువ జామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొమరాడ మండలం కోటిపాం గ్రామానికి చెందిన పప్పల కోటేశ్వరరావు బుధవారం రాత్రి కోటిపాంలో ఇసుక లోడును నాటు బండిపై వేసి కోటిపాం నుండి పార్వతీపురం ఇసుక లోడుతో వెళ్తుండగా మార్గమధ్యంలో సోమినాయుడు వలస గ్రామం దాటిన తరువాత ఈత చెట్టు దగ్గర ఖానా వద్దకు వచ్చే సరికి కొమరాడ వైపు నుండి పార్వతీపురం వైపు వెళ్తున్న బొలేరో వ్యాన్ హారన్ కొట్టకుండా వచ్చి తెల్లవారు జామున వెనుక నుండి ఎడ్లబండిని ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈసంఘటనలో ఎడ్ల బండిపై నుండి తుళ్లి పడడంతో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాల య్యాయి. ఎడ్ల బండి కుడి ప్రక్కన వున్న ఎద్దుకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. విషయం తన గ్రామ సర్పంచ్ సుంకరి వెంకటరమణకు తెలియపర్చగా అతను 108కు సమాచారం అందించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కొమరాడ

మండల సర్వసభ్య సమావేశంలో సోలార్ బ్యాటరీల దొంగతనంపై చర్చ

విశాలాంధ్ర-జీకే వీధి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయనీకుమారి అధ్యక్షతన జడ్పిటిసి కిముడు శివరత్నం ఎంపిటిసిలు సర్పంచులు మండల స్థాయి అధికారులుతో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీఏ పార్టీల నేతలు మండలంలో పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ప్రశ్నలు సంధించారు. కొంతమంది అధికారులు పొంతనలేని సమాధానాలతో సరిపెట్టారని, గత సర్వసభ్య సమావేశంలో సోలార్ బ్యాటరీ కోసం విద్యుత్తు ఏఈతో చర్చించడం జరిగిందని వారు చెప్పారు.ఇప్పటికైన సోలార్ బ్యాటరీ దొంగతనాలు పై ఎలాంటి విచారణ చర్యలు తీసుకోలేదని కూటమి సభ్యుడు దేవరపల్లి సర్పంచ్ సిరబల బొజ్జబాబు ప్రశ్నించాడు.అతని మద్దతుగా ఏ దారకొండ ఎంపీటీసీ ఆపంపురంగి బుజ్జిబాబు, కో ఆప్షన్ సభ్యుడు దావీద్ మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో విద్యుత్ ఏఈ తో సోలార్ బ్యాటరీలు కోసం చర్చించడం జరిగిందన్నారు.సోలార్ బ్యాటరీలు దొంగలించిన వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలీ కానీ ఇప్పటికీ కేసు నమోదు విచారణ ఇప్పటికీ జరపలేదని పేర్కొన్నారు.ఈ సర్వసభ్య సమావేశంలో కూటమి నాయకుల ప్రశ్నలకు సమావేశంలో ఉన్న ప్రజా ప్రతినిధులు విస్తుపోయారు. మండలంలో 80 పైగా విద్యుత్ లేని గ్రామాలలో లక్షలాది రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంటేషన్ గత ప్రభుత్వం మంజూరు చేసింది.ఇదే ఆసరాగా చేసుకొని గత పాలకులు మండలంలో వైసిపి సీనియర్ నాయకులు సోలార్ బ్యాటరీలు దొంగతనంలో హస్త ఉందని గ్రామాల్లో జోరుగా ప్రసారం జరుగుతుంది.ఈ విషయమై మండల సర్వసభ్య సమావేశంలో గట్టిగా చర్చకు దిగిన కూటమి నాయకులు. మారుమూల గ్రామాలలో చీకట్లో మగ్గుతున్న గిరిజనులకు వెలుగునిచ్చే విద్యుత్ సోలార్ ప్లాంట్ల సుమారు 80 గ్రామాలలో ఏర్పాటుచేసిన ఈ సోలార్ ప్లాంట్లను గత వైసిపి ముఖ్య నాయకులు గుట్టు చప్పుడు కాకుండా దోసేసారని, వాటిపై తేల్చాలని మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను కూటమి నాయకులు నిలదీశారు. సోలార్ ప్లాంట్లు దోచే క్రమంలో అనేక గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని బెదిరించి భయపెట్టి సోలార్ బ్యాటరీ తీసుకువెళ్లారన్నారు.ఈ సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ అధికారికి సోలార్ ప్లాంట్ బ్యాటరీలు దొంగలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు గట్టిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ సప్పగిడ్డ ఆనందరావు,లోత దేముడు,ఎంపీటీసీలు,సర్పంచులు,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆశీల వేలం పాట ఖరారు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీకి సంబంధించిన ఆశీల వేలం పాట ఎట్టకేలకు ఖరారైంది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన రోజువారీ మార్కెట్ రోడ్డు మార్జిన్, కబేలాలు నందు ఆశీలు వసూళ్ల చేసుకొను గుత్త హక్కును పొందుటకు బుడితి శ్రీనివాసరావు సదరు పాటలో రూ9 లక్షల 32 వేలు, స్లీపర్ చార్జీలు 3 లక్షల 36 వేలు, జిఎస్టి 18% శాతం, 1,67,760 /- వెరసి పాట మొత్తం రూ,14,35,760/- హెచ్చు పాటగా కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి ఆగస్టు 1వ తేదీ నుంచి నుండి 2025 మార్చి 31వ తేదీ వరకు అనగా 8 నెలలకు గాను ఆశీలు వసూళ్లనకు పాటను బుడితి శ్రీనివాసరావు కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసరు రుబెను, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కనకారావు, జూనియర్ అకౌంటెంట్ అశోక్, ఆర్ ఐ లు నారాయణరావు, వినయ్, పుష్పలత, శైలజ పాల్గొన్నారు.

మన్యంలో అత్యవసర మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

విశాలాంధ్ర-సీతంపేట : మన్యం ప్రాంతాలైన సీతంపేట, బామిని మండలాల్లో గల గిరిజన గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజ్రంభించి గిరిజనులు అల్లాడి పోతున్నా వైద్య శా ఖ నిర్లక్ష్యం గా వుంది. వెంటనే మలేరియా స్ప్రేయింగ్, దోమ తెరలు సరఫరా, అత్యవసర మెడికల్ క్యాంప్స్ పెట్టి గిరిజనులు ను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. తిరుపతి రావు డిమాండ్ చేసారు. నెలరోజులు గడుస్తున్నా సీతంపేట ఐటిడిఏ కు ప్రాజెక్ట్ అధికారి లేరని, డిప్యూటీ వై ద్య అదికారి లేరని, డెప్యూటేషన్ అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదని విమర్శలు చేసారు. సీతంపేట హాస్పిటల్‌లో ఒక బెడ్ మీద ఇద్దరు పెసెంట్స్ వుంటున్నారు. అత్యవసర వైద్య ము అందక చేలా కేసులు ఇతర ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారన్నారు. ఇదే అదును గా సీతంపేట, పాలకొండ లోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ వైద్యం ముసుగు లో దోపిడీ చేస్తున్నారని, గిరిజనులు వారి ఆదాయం లో 50% వైద్యం కు ఖర్చు పెట్ట వలసి వస్తుంది. ఐటీడీ ఏ అధికారులు వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఎం తిరుపతిరావు డిమాండ్ చేసారు.

పలు గ్రామాల్లో పశుగ్రాస వారోత్సవాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పశుగ్రాస వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యశాఖ సహాయసంచాలకులు డాక్టర్ చింతాడ దీనకుమార్, నిడగల్లు పశు వైద్యశాఖఅధికారి డాక్టర్ ఎస్ రామారావులు తెలిపారు. ఈనెల 7నుండి 14 వరకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సీతానగరం పరిధిలో అభ్యుదయ రైతు దామినేని రవీంద్రబాబు స్వయంగా చేపట్టిన పశుగ్రాసాల పెంపకంలో కార్యక్రమం నిర్వహించారు. పశుగ్రాసంవలన పశు సంపదకు చేకూరు లాభాలు, రైతుకు కలిగే ఆదాయం గూర్చి వివరించారు.పశుగ్రాసాల ఆవశ్యకత, రైతులకు కలుగులాభాలు గురించి వివరించారు. నిడగల్లు పరిధిలో సూరమ్మపేట పంచాయతీలో పశుగ్రాస వారోత్సవాలను వైద్యాధికారి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. పశు సంపద అభివృద్ధి కోసం పశుగ్రాస వారోత్సవాలు ఉపయోగాలు వివరించారు.ఈకార్యక్రమంలో పశు వైద్య సహాయకులు దామోదర్,రైతులతోపాటు మండలంలోని వివిధ సచివాలయంల విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

చెక్ పోస్టువద్ద పోలీసులకోసం స్టాండింగ్ ఫ్యాన్ వితరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన చెక్ పోస్టువద్ద ఉన్న ట్రాఫిక్ పోలీసుల కష్టాలను చూసిన మాజీ ఆర్మీ ఉద్యోగి, టీడీపీనేత, కొత్తవలస గ్రామానికి చెందిన పురపాలకసంఘం 8వవార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు ఔదార్యత చాటుకున్నారు. బుధవారం నాడు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు సేవచేస్తూ ఎండలో ఉంటున్న రక్షకులకోసం విజయ్‌చంద్ర చేతులమీదుగా స్టాండింగ్ ఫ్యాన్‌ను పట్టణ ఎస్ఐ, ఇంచార్జి ట్రాఫిక్ ఎస్ఐ బి.రవీంద్ర రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీతారాం, కొత్తవలస టిడిపి నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గురువారం కౌన్సిలర్ నారాయణరావు అందజేసిన ఫ్యాన్‌ను చెక్ పోస్టువద్ద ఏర్పాటుచేయడంతో పోలీసు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువులు పంపిణి చేసిన మండల టీడిపి అధ్యక్షుడు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని రామవరం గ్రామపంచాయతీలో మండల టిడిపి అధ్యక్షుడు, సర్పంచ్ పెంట సత్యంనాయుడు ఎరువులను పంపిణీ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో పటు, అగగ్రికల్చరల్ అసిస్టెంట్ ఆశాజ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు బహూకరణ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు గురువారం నాడు ఎన్డీఏ కూటమి సభ్యులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వడం జరిగింది. మండలంలోని ఎంపీడీవో కార్యాలయం,ఎమ్మార్వో కార్యాలయం, గ్రామ సచివాలయాలకు అదేవిధంగా మిగతా కార్యాలయాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను టిడిపి జనసేన బిజెపి నాయకులు ఆయా కార్యాలయాలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ రెడ్డి పల్లాల, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గురుకు శేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు మల్ల దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం శ్రీనుబాబు మండల ఉపాధ్యక్షులు కర్రీ సన్యాసి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దూడ సువర్ణ కర్ణ కుమార్, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు బిశెట్టి అప్పాజీ, పుచ్చల గురునాథరెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మల్లుల శివన్నారాయణ, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి దూడ ప్రణీత్, తెలుగు యువత అధ్యక్షులు. మండా రత్నాజీ ఉపాధ్యక్షులు కాసగాన వంశీకృష్ణ, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, యూనిట్ ఇంచార్జ్ అందాల సూర్యనారాయణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్, మాజీ సర్పంచ్ పొడియం కన్నపుదొర,మాజీ తెలుగు యువత అధ్యక్షులు మల్లా బలరాం, ఆటో యూనియన్ అధ్యక్షులు కోదూరు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పెదకం శెట్టి రాము, ఏరు బండి రాంబాబు, కురసం బాబన్న దొర, బీసెట్టి శివరాజ్ ఐటీడీపీ మారేడుమిల్లి మండల ఆర్డినేటర్ పాము రాంబాబు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఈయు అవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పాలకొండ : ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవం గురువారం స్థానిక యూనియన్ కార్యాలయంలో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి భాసూరు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అనేకమంది కార్మికుల సమక్షంలో నిర్వహించారు ముందుగా యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం కేకును కట్ చేసి కార్మికులందరూ వేడుకగా నిర్వహించారు ఈ సందర్భంగా బి కే మూర్తి మాట్లాడుతూ 1952లో ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించడం జరిగిందని నాటి నుంచి నేటివరకు కార్మికుల శ్రేయస్సుకోసం అంకితభావంతో పనిచేయడం జరుగుతుందని ఏపీఎస్ఆర్టీసీలో కార్మికుల ఉద్యోగ భద్రత కోసం అనేకమైన పోరాటాలు చేసి 43% వేతన సవరణ అలాగే 25% ఐఆర్ తీసుకువచ్చిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ దేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రస్తుతం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అగ్ర నాయకులు పలిశెట్టి దామోదర్ రావు నేతృత్వంలో కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కే వెంకటి బి తిరుపతిరావు పి లక్ష్మణరావు బి.రమణ బిఆర్ కుమార్ డీజీరావు దుర్గకుమారి రాములమ్మ ధనలక్ష్మి అప్పారావు శ్రీను సాగర్ పాత్రో అనేకమంది ఏపీఎస్ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ముడుపుల పూజలకు అనూహ్యస్పందన

విశాలాంధ్ర-సీతానగరం : మండలకేంద్రంలో సువర్ణముఖినదికి ప్రక్కన శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు అనూహ్య స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయంలో తెల్లవారుజాము నుండే ముడుపుల పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులు, ఆమంచి శ్రీనివాసాచార్యులు, కె.మురారి, బృందావనం ఉదయ కృష్ణమాచార్యులు, పవన్ కళ్యాణ్ ఆచార్యులు, మనోజ్ వంశీ కృష్ణమాచార్యులు తెలిపారు. బ్యాచులవారీగా పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు, పూలు స్వామివారిని పెద్దఎత్తున అలంకరించిన జరుగుతుందని తెలిపారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు.వివిధ ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులుభక్తి శ్రద్ధలతో, ఉపవాసాలతో స్వామివారికి పూజలుచేసి, స్వామివారు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారు. నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ 27సార్లు ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. తొమ్మిది వారాలపాటు ముడుపులు పూజలు చేయడంతో భక్తులకు మానసిక ప్రశాంతత, మంచి కలుగుతుందని పలువురు తెలియజేయడం గమనారం.

పేదలకు బియ్యం, కందిపప్పు స్థిరమైన ధరలకే అందిస్తున్నాం: మంత్రి గుమ్మిడి

విశాలాంధ్ర-సాలూరు: పౌర సరఫరాల శాఖ ద్వారా సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలకు కందిపప్పు,బియ్యం మార్కెట్ లో రేటుకన్న తక్కువ రేటుకి అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ రేటుకి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమశాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.గురువారం పట్టణంలోని చినబజారులో సంస్థాగత రిటైల్ దుకాణంను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సరసమైన ధరలలో నాణ్యమైన సరుకులు అమ్మాలనే ఉద్దేశంతో రాయితీతో కందిపప్పు, బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.నిత్యవసరాల ధరలు ఆకాశానికి అంటుతున్న తరుణంలో రాయితీ కల్పించి నాణ్యమైన సరుకులు అందించడం ఆనందదాయకమన్నారు.ప్రతీ గ్రామంలో కూడా రాయితీతో నిత్యావసర సరుకులు అందించేందుకు ప్రభుత్వం నిర్దేశిత ప్రణాళికను ఏర్పాటు చేసుకుందన్నారు.కందిపప్పు బహిరంగ మార్కెట్ లో కిలో 181 ఉంటే రాయితీ లో 160 కి,సోనా మసూరి స్టీమ్డ్ బియ్యం 55.85ఉందని దీనిని రూ.49 కి,సోనామసూరి పచ్చి బియ్యం రూ.52.40 ఉంటే వీటిని రూ.48 లకు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఆర్డిఓ హేమలత,పౌరసరఫరాల శాఖ అధికారులు,తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పూతికవలసలో పశుగ్రాస వారోత్సవాలు

విశాలాంధ్ర-కురుపాం : పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలో పూతికవలస గ్రామంలో వెటర్నరీ వైద్య అధికారిని కె. శైలజ రైతులకు పశుగ్రాసాల యొక్క ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 07 తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రతి సంవత్సరం పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పశుగ్రాసాలు ప్రాముఖ్యత, పశుగ్రాసాల సంరక్ష విధానం పై అవగాహన కల్పించి 75 శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందజేస్తామని రైతులు సద్వినియం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మండల కన్వీనర్ కె వి కొండయ్య, టిడిపి జెనసేన నాయకులు నేరెడబిల్లి వంశీ, కర్రీ శ్రీను, పువ్వల పత్తి, రైతులు పాల్గొన్నారు.

కృషి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-సీతానగరం : ప్రపంచ జనాభా దినోత్సవంను గురువారం కృషి విధ్యానికేతన్ విద్యార్థినీ,విద్యార్థినీలు నిర్వహించారు. పిల్లలు మానవహారంగా ఏర్పడి గ్లోబును పట్టుకుని నినాదాలు చేశారు.జనాభా పెరుగుదల దేశ అభివృద్ధికిఅవరోధమని, చిన్నకుటుంబం చింతలేని కుటుంబమని, జనాభా నియంత్రణతో పేదరికం నిర్మూలిద్దామని, అర్హులైన దంపతులు కుటుంబ నియంత్రణ పాటించాలని, వివాహ వయసు అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికు 21 సంవత్సరాలు పూర్తి కావాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని పాఠశాల కరస్పాండెంటు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

విశాలాంధ్ర

అల్లూరి సీతారామరాజు

పార్వతీపురం మన్యం

పేజి: 3

శుక్రవారం 12. జూలై 2024

ఉచిత ఇసుకపై సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మాజీశాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు ఆద్వర్యంలో భవన నిర్మాణకార్మికులతోకలసి సిఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సామాన్యులకు ఇసుక ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కొనియాడారు.

సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పేరు, ఫోటోతో వాట్సాప్ ఖాతా సృష్టించుకొని సైబర్ నేరగాళ్లు డబ్బులు వసూలుకు పాల్పడుతున్నారని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించడం జరిగింది జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. సమావేశంలో ఉన్నాను, డబ్బులు అవసరంఉంది అత్యవసరంగా పంపండి అంటూ సైబర్ నేరగాళ్లు అనేక మందికి మేసేజ్లు పెట్టడం, ఫోన్లు చేయడం చేస్తున్నారని ,కొంత మంది నిజమేఅని నమ్మి డబ్బులు కూడా వేసినట్లు తెలుస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తనదృష్టికి రాగా తక్షణం స్పందించిన ఆయన సైబర్ నేరగాళ్ల మోసపూరిత కుట్రని, ఎవరూ డబ్బులు వేయరాదని అనేక గ్రూప్లలో సమాచారం అందించారు. దీనిపై పోలీసులకు కూడా పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటువంటి నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

ఉపాధి పనుల్లో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

మండల పరిషత్ అధ్యక్షులు శెట్టి శ్యామల

విశాలాంధ్ర-కొమరాడ : మండలంలోని జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో సిబ్బంది అలసత్వం చేతివాటం చూపిస్తే ఎంతటివారికైనా చర్యలు తప్పవని అలాగే అవినీతి చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని మండల పరిషత్ అధ్యక్షులు శెట్టి శ్యామల అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ఆమె అన్నారు . అనంతరం కార్యక్రమాన్ని లో డ్వామా పిడికె రామచంద్రరావు పర్యవేక్షణలో నిర్వహించారు. 2023 2024 ఏడాదికి సంబంధించి మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులు మరియు పెన్షన్లపై గత కొద్దిరోజులుగా 31 పంచాయతీలో సామాజిక తనిఖీ బృందం పరిశీలించి ప్రజా వేదికలో వివరాలు వెల్లడించారు. పంచాయతీలు వారిగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు జరిగిన తప్పులు ఒప్పులను వివరించారు. అత్యధికంగా మాస్టర్లో ఉపాధి వేదందారుల సంతకాలు సక్రమంగా లేవని అధికారులు దృష్టిలో పెట్టారు. కొన్ని పని ప్రదేశాల్లో పనులు జరిగినప్పటికీ అక్కడ పని మాత్రం కనిపించడం లేదని తెలిపారు. అలాగే గ్రామాల్లో అందుతున్న పెన్షన్లు సంబంధించి కూడా సామాజిక దానికి బృంద సభ్యులు గ్రామాల్లో విచారణ చేపట్టారు. పలు గ్రామాల్లో వేతన దారులు అర్హులైన ఎప్పటికీ వారి దగ్గర ధ్రువీకర పత్రాలు లేకపోవడంతో విచార నిమిత్తం ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక దానికి ఎస్ఆర్పిలు సిఆర్పిలు, గతంలో పనిచేసిన ఉపాధి సిబ్బంది కూడా ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికకు హాజరయ్యే వారి దగ్గర ఉన్న వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ద్వారపురెడ్డి లక్ష్మి, ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు, ఉపాధి హామీ ఎపిఓ బాలకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది పలువురు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు .

తల్లిదండ్రులున్నా వారి ఆలనా పాలనకు నోచుకోని బాలికలు

పుట్టు మూగ,, చెవుడు సమస్యలతో బాధపడుతున్న అమ్మాయిలు

మేనమామ సత్తిబాబు సంరక్షణలో ఉన్న వైశాలి (11), పాప (9)

విశాలాంధ్ర - చింతపల్లి : జన్మనిచ్చిన తల్లిదండ్రులున్నా పుట్టుకతోనే మూగ, చెవిటి బిడ్డలైన వైశాలి (11), పాప (9) అనే ఇద్దరు బాలికలను సంరక్షించకుండా తల్లిదండ్రులు ఎవరి దారి వారు చూసుకోవడంతో పుట్టుకతోనే మూగ, చెవుడు సమస్యలతో సతమతం అవుతున్న ఇద్దరు బాలికలు మేనమామ చెంత జీవనం సాగిస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ పోతురాజు బొమలు గ్రామంలో నివసిస్తున్న బాలికల వివరాలు ఈ గ్రామంలో నివసిస్తున్న తల్లిదండ్రులు వీరి పుట్టుక తర్వాత ఎవరి స్వార్థం వారు చూసుకుని వేరువేరుగా బ్రతుకుతూ పిల్లల ఆలనా పాలన చూడకపోవడం తో పిల్లల మేనమామ గొచ్చుపల్లి గ్రామానికి చెందిన గెమ్మేల సత్తిబాబు నేనున్నానంటూ వారి ఆలనా పాలనా చూస్తూ రక్తసంబంధాన్ని, రక్తసంబంధాలనుకున్న విలువలను కాపాడుతూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడు. అభం శుభం తెలియని పుట్టు మూగ, చెవుడు సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఈ బాలికలకు సదరం ధ్రువీకరణ పత్రం ఉన్నట్లయితే పెన్షన్ పొందేందుకు అవకాశం ఉంటుంది అనే ఆలోచనతో వారిని ఆధార్ కేంద్రానికి తీసుకురావడం జరిగిందని ఆ యువకుడు చెప్పాడు.

జీసీసీ పెట్రోల్ బంక్ సిబ్బంది జీతాలు పెంపుతో హర్షం

విశాలాంధ్ర-హుకుంపేట : జీసీసీ పెట్రోల్ బంక్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి జీతాలు పెరగటంతో వారు హర్షం వ్యక్తం చేశారు. గత 7 సంవత్సరాలుగా బంక్లో పనిచేస్తున్న ఒక సారి కూడా జీతాలు పెరగలేదని కానీ నేడు 3వేల నుంచి 4వేల వరకు జీతాలు పెంచి అందించటం సంతోషంగా ఉందని హుకుంపేట జీసీసీ బంక్ నిర్వహికులు ప్రభాకర్, రామకృష్ణ తెలిపారు. 11 మండలా ల్లో 16 జీసీసీ బంకులు విధులు నిర్వహిస్తున్న దాదాపుగా 130 మందికి నేడు జీతాలు పెంచి ఇవ్వటం వారి జీవితాలకు మార్గం చూపించటం అన్నారు. జీతం పెంచటమే కాకుండా పెరిగిన జీతం అందించటంతో బంక్ సిబ్బంది జీసీసీ ఎండీ సునేష్కుమర్కు, డీఎం సింహాచలంకు కృతజ్ఞాతలు తెలిపి నిత్యం ఋణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంక్ సిబ్బంది శ్రీకాంత్, మోహన్ బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

పొలంబంద పాఠశాల విద్యార్థులను ప్రశ్నిస్తుంది మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్

విశాలాంధ్ర-చింతపల్లి : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతి రోజూ పాఠశాలలకు హాజరవ్వాలని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ అన్నారు. గురువారం కిటుముల పంచాయతీ మారుమూల గ్రామంలోని పొలంబంద పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు రోజూ తప్పని సరిగా ముఖ ఆధారిత హాజరు వేయాలని, పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా చూడాలని, విద్యాకానుక కిట్లు అందజేసిన విద్యార్థులచే బయోమెట్రిక్ వేయించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పాఠశాలల్లో సంసిద్ధత కార్యక్రమం అమలు చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన ఏపీ టీచర్స్ ఫెడరేషన్

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా నూతన కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తదుపరి ఫెడరేషన్ 80 వసంతాల 20 విద్యా వైజ్ఞానిక మహాసభల కరపత్రాన్ని కూడా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు, మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.ధనుంజయ నాయుడు, పి.కూర్మి నాయుడు గౌరవాధ్యక్షులు ఎం. శివున్నాయుడు, మండల కార్యవర్గ సభ్యులు ప్రసాద్, మనోజ్ కుమార్, భవాని, శశి మేడం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

- ప్రభుత్వం మారినా, మారని పలువురు అధికారుల వ్యవహార శైలి

- వైకాపా ముసుగులోనే కొంతమంది అధికారుల వ్యాహార శైలి.

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ అన్నారు. గురువారం ఆ పార్టీ నాయకులతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి వీర సాయిబాబు తో అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో గ్రామసభలు, పాలకవర్గ సమావేశాలు నిర్వహించేటప్పుడు కూటమి నాయకులకు సమాచారం అందించాలని, ఈనెల తొమ్మిదిన చింతపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభకు కూటమి నాయకులను ఆహ్వానించకపోవడం, కూటమి నాయకులకు అవమానమన్నారు. ఇకపై పంచాయతీలలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి కూటమి నాయకులకు సమాచారం అందించాలన్నారు. కొంతమంది అధికారులు ఇంకా వైకాపా ముసుగులోనే ఉన్నారని, ప్రభుత్వాలు మారినా, ప్రభుత్వ అధికారులలో ఎటువంటి మార్పు కనపడలేదని, ఇకనుంచైనా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుతీరిందని గుర్తించాలన్నారు. చింతపల్లి గ్రామ సభకు కూటమి నాయకులకు ఆహ్వానం అందలేదని, ఇకపై ఇటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని, లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామన్నారు. కూటమి నాయకులను ఉద్దేశించి ఎంపీడీవో వీర సాయిబాబు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పథకాలు అందించే సమయంలో కూటమి నాయకులకు ఒకరోజు ముందుగానే సమాచారం అందిస్తామని, ఈనెల తొమ్మిదిన జరిగిన పొరపాటు మరో మారు జరగకుండా చర్యలు తీసుకుంటామని కూటమి నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిందాడ అప్పారావు (చిన్న), పార్టీ నాయకులు సేవ చిన్నబ్బాయి, నల్లాల రాములు, దూరి రామకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ ప్రవేశాల మెరిట్ జాబితా విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలు, ఆర్ కే వ్యాలీ (ఇడుపులపాయి) లోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఎంపికైన జాబితాను గురువారం విడుదల చేశారు. నూజివీడు క్యాంపస్లో ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేసీ రెడ్డి మెరిట్ విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి.. వారికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఆర్జీయూకేటీ కృషిచేస్తోంది. ఇప్పటికే ప్రత్యేక కేటగిరీలకు చెందిన విద్యార్థుల సర్టిఫికేట్ల పరిశీలన పూర్తయింది. జనరల్ కేటగిరీలో సీట్లు పొందిన విద్యార్థుల జాబితాను అధికారులు వెల్లడించారు. శ్రీకాకుళం ట్రిపుల్ క్యాంపస్లో బాలురు 325 మంది, బాలికలు 685 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేశారు. శ్రీకాకుళం క్యాంపస్కు మొత్తం 1,010 మ ందిని ఎంపిక చేయగా వీరికి ఈ నెల 26.27 తేదీల్లో సర్టిఫికేట్ల పరిశీలన జరుగుతుంది. ఎంపికైన విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలల నుంచి 915 మంది, ప్రైవేటు పాఠశాలల నుంచి 95 విద్యార్థులు ఉన్నారు. అలాగే ఇక్కడి క్యాంపస్ కు ఆంధ్రప్రదేశ్ నుంచి 998 మంది. తెలంగాణా నుంచి 12 మంది, ఇతర రాష్ట్రాల నుంచి ఒక్కరు సీటు పొందారు. ఇక్కడి క్యాంపస్లో సీటు పొందిన వారిలో ఓసీ 91 మంది, బీసీ ఏ 132 మంది, బీసీ బీ 168 మంది. బీసీ సీ 10 మంది. బీసీ డీ 273 మంది, బీసీ ఇ 40 మంది, ఎస్సీ 140 మంది, ఎస్టీ 56 మంది, ఈడబ్ల్యూఎస్ 100 మంది ఉన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి నూజివీడు క్యాంపస్కు 160 మంది, ఆర్కే వ్యాలీ క్యాంపస్ ఒకరు, ఒంగోలు క్యాంపస్ కు 112, శ్రీకాకుళం క్యాంపస్ కు 225 మందికి కేటాయించగా, మొత %శీ% 498 మంది నాలుగు ట్రిపుల్ ఐటీ క్యాంపస్లకు ఎంపికయ్యారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్కు ఎంపికైన విద్యార్థులు నిర్దేశించిన తేదీల్లో అన్ని ఒరిజనల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ, ఏవో ముని రావ కృష్ణ, అకడమిక్ డీన్ కె. మోహనకృష్ణ చౌదరి సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు ఆగస్టు మొదటి వారంలో ప్రారం భమవుతాయని చెప్పారు.

ఇంటి నిర్మాణ సామగ్రి వితరణ

విశాలాంధ్ర-వి. ఆర్. పురం. : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కూర లక్ష్మయ్య అనే ఆసామి ఇల్లు గత వారం గాలి దుమారానికి గుర్రై కుప్ప కూలిపోయింది. అదృష్టవశాత్తు లక్ష్మయ్య కుటుంబీకులకు ఎవరికి ప్రాణాపాయం కలగకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయాన్ని స్థానికులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ కు సమాచారం ఇవ్వడంతో బుధవారం రామవరం చేరుకొని కూ ర లక్ష్మయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇంటి నిర్మాణానికి కావలసిన సామగ్రిని సిమెంట్ రేకులు. ఇనుప పైపులను అందజేస్తామని చెప్పి హామీ ఇచ్చి 24 గంటల ముగియక ముందే గురువారం 16 వేల రూపాయల విలువ గల సిమెంట్ రేకులు ఇనుప పైపులను జెకె సిటీ ట్రస్ట్ ద్వారా గ్రామ పెద్దల సమక్షంలో బాధ్యతగా అందజేశారు. కుటుంబ అవసరాల నిమిత్తం నిత్యవసర వస్తువులైన బియ్యం ఉప్పు పప్పు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో సాటి మనిషిని బాధల్లో పాలుపంచుకోవాలని ఇది కనీస మానవ ధర్మమని మానవతార దృక్పథంతో ముందుకు రావాలనిఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొర్రె కృష్ణయ్య. మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు. సర్పరాజ్, రాజ్ కూర పెదనాగేశ్వరరావు. గొర్రె రాముడు. పూజ బోయిన సురేష్. గొర్రె వెంకటేశ్వర్లు. కోట్ల బాలయ్య. జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్. కె. షాజహాన్. రియాజ్. ఇంతియాజ్. నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బోడ కొండమ్మ కొండ రహదారిలో అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించండి

వాహన చోదకులు, ప్రయాణికులు

విశాలాంధ్ర-చింతపల్లి : ఇటీవల కురిసిన ఉరుములు, మెరుపులు, గాలితో కూడిన భారీ వర్షాలకు చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారి బోడ కొండమ్మ కొండ రహదారిలో భారీ వృక్షాలు నేలకొరిగి వాహనాల రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర అవస్థతకు గురవుతున్నారు. చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారి లో రాకపోకలు రద్దీగా ఉంటుంది. ఈ కొండ రహదారిలో అడ్డంగా పడి ఉన్న భారీ వృక్షాల కారణంగా వాహనాలకు ఇబ్బందికరంగా తయారైంది. రహదారులు భవనాల శాఖ అధికారులు స్పందించి కొండ రహదారిలో విరిగిపడిన భారీ వృక్షాలను తొలగించి, వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాహన చోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.